ఈనాడు
THE HEART AND SOUL OF ANDHRA PRADESH
Wednesday, March 18, 2009 11: 18 hrs IST


# ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఆవిర్భావం

## * లోగో ఆవిష్కరించిన గవర్నర్

హైదరాబాద్: ఉత్తర అమెరికా తెలుగు సంఘం లోగో రాష్ట్ర గవర్నర్ ఎన్.డి. తివారి సోమవారం రాజ్‌భవన్‌లో ఆవిష్కరించారు. దీనికి సంబంధించి వెబ్‌సైట్‌ను కూడా గవర్నర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయులు ఎక్కడ ఉన్నా... దేశ కీర్తిని చాటి చెప్పాలని కోరారు. రెహమాన్ తన సుస్వరాలతో దేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేశారని, అతనే ఆదర్శం కావాలని కోరారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు రావి సునీల్, ఆచంట గోపి, రాజ్‌కిశోర్, మాదాల రవి మాట్లాడుతూ ఉత్తర అమెరికా తెలుగు సంఘం ద్వారా తెలుగు ప్రజల అభివృద్ధికి పాటుపడతామన్నారు. సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన వసతులు కల్పనకు కృషి చేస్తామని చెప్పారు. వచ్చే జులైలో ఫ్లోరిడాలోని ఆర్లాండ్‌లో తెలుగు సంబరాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు. సంఘం వివరాలకు www.natsworld.org సందర్శించవచ్చునన్నారు.